PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శనివారం 28-02-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 178 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## త్వరలో భారత్ - ఇజ్రాయెల్ స్వేచ్ఛా

# వాణిజ్య ఒప్పందం

- ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూతో భారత ప్రధాని మోడీ భేటీ - ఇరు దేశాల నడుమ ద్వైపాక్షిక చర్చలు, తుదిరూపును తీసుకునేలా చర్యలు - రక్షణ రంగంలో సరికొత్త దిశను చూపిస్తుందనే ఆశాభావం - ఇరు దేశాల అధ్యక్షులు మీడియాతో ముఖాముఖి



భారత్ - ఇజ్రాయెల్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎల్టీఏ) త్వరలోనే తుదిరూపును తీసుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. ఈ డీల్ ఇరుదేశాలకూ ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇజ్రాయెల్లో భారతదేశ యూపీఐను వినియోగంలోకి తేవడంపైనా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోబోతున్నామని చెప్పారు. పౌర అణు ఇంధనం, అంతరిక్ష విభాగాల్లోనూ భారత్, ఇజ్రాయెల్ కలిసి పనిచేస్తాయన్నారు.

## ఆకలినైనా సహిస్తాం

# ఆధిపత్యాన్ని ఒప్పుకోం



మిగతాది 2లో

- కాకతీయుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన ఘతన సమక్క, సారక్కలది - గ్రూప్ 1, 2 అధికారుల శిక్షణా శిబిరంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు టీజీపీఎస్సీ ప్రక్షాళన చేశామని స్పష్టీకరణ

తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

# నిర్మాణంలో రాజీ పడొద్దు

- కోర్ అర్బన్ రీజియన్లో ప్రభుత్వ స్కూల్లో మౌలిక సదుపాయాలు - వాటి కల్పనపైన దృష్టి సారించాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశం - ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ అమలుపై దృష్టి పెట్టాలని సూచన



కోర్ అర్బన్ రీజియన్లో ప్రభుత్వ స్కూల్స్లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు.

## పేదలే ఇందిరమ్మ

# ప్రభుత్వం పేటెంట్

- వెలుగుమెట్లలో 2023లో ఇళ్లు కూలగొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే - బాధితులకు ఇంటి స్థలం, ఇళ్లు ఇచ్చే బాధ్యత మాది - ప్రభుత్వ ప్రగతిని చూడలేని కేసీఆర్ కో విష ప్రచారం - మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని, దీనికి మరోవైపు బిజేపీ నేతలు వంతపాడుతున్నారని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి ఆరోపించారు.



2 లో

# విద్యార్థుల ఫీజు బకాయిలు ఇవ్వండి

- ఏడువేల కోట్ల ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి - ఫీజుల నిధుల విడుదల విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పునే ఈ ప్రభుత్వం కూడా చేస్తుంది - మార్చ్ 16 అసెంబ్లీ సమావేశాలు జరిగే లోపు ఫీజుల బకాయిలు విడుదల చేయాలి - సీఎస్ ను కలిసిన బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



2 లో

# ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇళ్లు కూల్చడమా..

భూదాన్ భూముల్లో నిర్మించిన ఇళ్లను కూల్చడంతో వీధినపడిన నిరుపేదల పక్షాన సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తామని, అసెంబ్లీలోనూ గళం విప్పి ప్రభుత్వంతో కొట్లాడతామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.



మాజీ మంత్రి అజయ్కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్తో కలిసి ఖమ్మం నగరం సమీపంలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధి వినోబా భావేనగర్లో భూదాన్ యజ్ఞ సమితి భూముల్లో కూల్చిన ఇళ్ల శిథిలాలను గురువారం పరిశీలించారు. నిర్వాసితులను పరామర్శించి ఇళ్ల కూల్చివేత తీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం నగరంలోని పునరావాస కేంద్రం అంబేద్కర్ భవనంలో

# తెలంగాణలో భారీగా ఐఏఎస్ల బదిలీ.. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా

తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్గా అనురాగ్ జయంతిని నియమించింది.

# విండీస్‌తో మ్యాచ్‌కు ప్లాన్.. ఈడెన్‌కి వెళ్లి వేస్తాం



టీ20 ప్రపంచ కప్ సూపర్-8 మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమ్ఇండియా ఘన విజయంతో సెమీస్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. తన చివరి మ్యాచ్‌లో (మార్చి 1న) విండీస్‌పై గెలిస్తే సెమీఫైనల్‌కు చేరుకోవడం ఖాయం. ఈ క్రమంలో చెన్నై వేదికగా జింబాబ్వేపై విజయం సాధించిన అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడాడు. ఏదైనా సరే ఇక్కడితోనే వదిలేసి ముందుకు సాగుతామని.. లీగ్‌లో ఏం జరిగింది? అహ్మదాబాద్‌లో ఏమైందనే దానిపై ఎక్కువగా ఆలోచించమని స్పష్టం చేశాడు. విండీస్‌తో మ్యాచ్ నాటికి అన్నింటిని సరిచేసుకొని సిద్ధంగా ఉంటామని వెల్లడించాడు.“ఈ మ్యాచ్‌కు ముందు మా వీడియో అనలిస్ట్ గతంలో మేం ఆడిన ఇన్నింగ్స్‌లకు సంబంధించి వీడియోలను చూపించాడు. బాగా ఆడిన వాటిని హైలైట్ చేసి మాలో స్ఫూర్తి నింపాడు. మేం పాజిటివ్‌గా ఈ మ్యాచ్ కోసం బరిలోకి దిగాం. ఓ స్పష్టతతో ఇక్కడికి వచ్చాం. టాప్ ఆర్డర్ నుంచి లోయర్ ఆర్డర్ వరకూ ప్రతి ఒక్కరూ కాంట్రిబ్యూషన్ చేయాలనుకున్నాం.

# ఆకలినైనా సహిస్తాం... ఆధిపత్యాన్ని ఒప్పుకోం

**- కాకతీయుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన ఘతన సమక్క, సారక్కలది**
**- గ్రూప్ 1, 2 అధికారుల శిక్షణా శిబిరంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు**
**- టీజీపీఎస్సీ ప్రక్షాళన చేశామని స్పష్టీకరణ**

హైదరాబాద్ : తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. హైదరాబాద్లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్1, 2 అధికారుల వెలిడిక్టరీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో 271 మంది గ్రూప్1, 171 మంది గ్రూప్2 అధికారులు, 51 మంది మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం :స్వాతంత్ర్యానంతరం నల్గొండ పార్లమెంటు నుంచి రావి నారాయణరెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచారని అన్నారు. బూర్గుల రామకృష్ణరావు, పీవీ తెలంగాణ నుంచి పార్లమెంట్కు ప్రాతినిధ్యం వహించారన్నారు. గ్రూప్-1 పరీక్షలను నిర్వహించి నియామక పత్రాలను అందిస్తున్నామన్న సీఎం ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్మకుండా ప్రభుత్వంచర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టామన్నారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అభ్యర్థుల తరపున పోరాటం చేశామని గుర్తుచేశారు. కోర్టుల్లో వాదనలు బలంగా వినిపించామన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కుటుంబసభ్యులుగా భావిస్తుందన్నారు. న్యాయస్థానాల్లో లిటిగేషన్ పెట్టారు :బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించామని, అన్ని జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడాచేయలేదని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులనే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోందని, వారి ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని



చెప్పారు. ఉద్యోగులే తమ కళ్లు, తమ ప్రతినిధులని కొనియాడారు. తాము ఎన్ని పాలసీలు చేసినా దానిని అమలులో ఉద్యోగులే చాలాముఖ్యమన్నారు.ఇదొక ఎమోషన్ : మెకానికల్గా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కలవటానికి రాలేదన్న సీఎం ఇదొక భావోద్వేగమని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేసి గ్రూప్-1 అధికారులు ఐఏఎస్ లుగా ఎంపిక కావాలని చెప్పారు. ఇందులో నుంచి కొద్దిమందే ఐఏఎస్ ఐపీఎస్లుగా అవుతారని మీపై ఉన్న బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులను ఉద్దేశించి మన మూలాలు, నేపథ్యం గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు.మరో ఆరు నెలల్లో హైదరాబాద్కు హార్వర్డ్ : ముందుగానిరుద్యోగుల నుంచి ఉద్యోగులుగా మారిన వారందరూ ఇప్పుడు తల్లిదండ్రులను మంచిగా చూసుకోకపోతే విఫలంగానే భావిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులను చూసుకోకపోతే వారి జీతాల నుంచి 10 నుంచి 15 శాతం కోత విధించే పాలసీ రాబోయే అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. ఈ మధ్య తాను కూడా హార్వర్డ్ యూనివర్సిటీలో స్టూడెంట్గా వెళ్లానన్న సీఎం ఎంసీహెచ్ఆర్డీ హార్వర్డ్ మధ్య ఎంవోయూ చేస్తానని ప్రకటించారు. మరో ఆరు నెలల్లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎంసీ హెచ్ఆర్డీ కీ రాబోతుందన్నారు. హార్వర్డ్ను హైదరాబాద్కు తీసుకొచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

# పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పేటెంట్

**- వెలుగుమెట్లలో 2023లో ఇళ్లు కూలగొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే**
**- బాధితులకు ఇంటిస్థలం, ఇళ్లు ఇచ్చే బాధ్యత మాది**
**- ప్రభుత్వ ప్రగతిని చూడలేని కేసీఆర్ కో విష ప్రచారం**
**- వరుస ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతున్నా మారని బీఆర్ఎస్ వైఖరి కాళేశ్వరం ప్రాజెక్ట్ లో బీఆర్ఎస్ అవినీతికి బిజేపీ సహకారం**
**- కేసీఆర్ అసెంబ్లీకి రావాలి**
**-మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి**
**- మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,**

పొన్నం ప్రభాకర్, వివేక్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని, దీనికి మరోవైపు బిజేపీ నేతలు వంతపాడుతున్నారని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి ఆరోపించారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ బలరాం నాయిక్, రామ సహాయం రఘుమారెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, మాధవరెడ్డితో కలసి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2023 జూలై 15న వెలుగుమట్లలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే పేదల ఇండ్లను కూలగొట్టించిందని చెబుతూ నాడు కూల్చివేత సంఘటనల ఫోటోలను ప్రదర్శించారు. అంతేగాక వెలుగుమెట్లలో పేదలకు ఇండ్లు తిరిగి కట్టిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసింది. కానీ ఇందిరమ్మ ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా అక్కడ అక్రమంగా ఉన్న ఇండ్లను తొలగించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు అక్కడ అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇళ్లు ఇస్తాం. పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పెటెంట్. ఈవిషయంలో నిజంగా పేదలపై బిఆర్ఎస్ బావ మరుదులు, ఫాంహౌస్ లో ఉండి కుట్రలు చేస్తున్న కేసీఆర్ వెంటనే స్పందించి కాళేశ్వరంలో దోచుకున్న, దాచుకున్న సొమ్ములో కొంత భాగాన్ని బయటకు తీసి పేదలకు ఇళ్లు కట్టించి పాప పరిహారం చేసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ను కాదని కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను చేపట్టి ఎనిమిదవ వింతగా ప్రచారం చేసుకుంది. వారి హయాంలోనే లక్షలాది కోట్ల ప్రాజెక్ట్ కట్టడం, అవినీతి కారణంగా బీటలు వారడం కూడా జరిగింది. నాలుగేళ్లలో168 టిఎమ్సీ నీరు ఇస్తామని చెప్పి దీనిలో 50 టిఎంసీల నీటిని సముద్రం పాలుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బిఆర్ఎస్ కు ఎటీఎం గా మారిందన్న బిజేపీ నేతలు బిఆర్ఎస్ తో చేతులు కలిపారు. జస్టిస్ ఘోష్ కమీషన్ నివేదిక ఇచ్చినా, అసెంబ్లీలో తీర్మానం చేసి సిబిఐకి ఇచ్చినా ఇంతవరకు కేంద్రం కనీస స్పందించలేదు.బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో వదిలేసిన ప్రాజెక్ట్ లను మేం పూర్తి చేస్తున్నాం. 16 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీకి కేసీఆర్, బావ బావమరుదులు వచ్చి మాట్లాడాలి. వారు గతంలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు.

# హైదరాబాద్లోనే ఢిల్లీ స్థాయి సివిల్స్ కోచింగ్

**- ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**- ప్రతిభావంతులైన దళిత విద్యార్థులు రాణించాలంటే చదువు ఒక్కటే మార్గం అని వెల్లడి**

ప్రతిభావంతులైన దళిత విద్యార్థులు అన్ని రంగాల్లో సమాన లభించాలంటే చదువు ఒక్కటే మార్గామని ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దళితులకు కార్పొరేట్ స్థాయిలో విద్యాను అందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు. గురువారం 59 దళిత కులాల సంఘాల నాయకులు లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ భవన్ ను మరియు కాచిగూడ లోని ఎస్సీ హాస్టల్ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవనన్ను మోడర్న్ కోచింగ్ హబ్ అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. కొత్త టెక్నాలజీతో డిజిటల్ లైబ్రరీలు..కాచిగూడ హాస్టల్ కాంప్లెక్స్ను రెసిడెన్షియల్ అకాడమిక్ సెంటర్గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సివిల్స్ కోచింగ్ కోసం తెలంగాణ విద్యార్థులు ఢిల్లీ బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పాడిందని మంత్రి తెలిపారు. దళిత విద్యార్థులు ఢిల్లీ వంటి ప్రాంతాల్లో కోచింగ్ తీసుకోవడం ఖర్చుతో కూడిన పని కావడంతో ఢిల్లీ స్థాయి సివిల్స్ కోచింగ్ సౌకర్యాలను హైదరాబాద్లోనే అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం కొత్త టెక్నాలజీతో డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడంతో పాటు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, రిటైర్డ్ సివిల్ సర్వెంట్స్ గెస్ట్ లెక్చర్స్ తీసుకోవడంతో పాటు మాక్ టెస్టులు, ఇంటర్వ్యూ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతామని తెలిపారు. కోచింగ్ తీసుకునే అభ్యర్థుల కోసం హాస్టల్, మెస్, స్టడీ హాల్స్ వంటి పూర్తి సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు అడ్మిషన్లలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని మంత్రి తెలిపారు. సివిల్స్, గ్రూఫ్ గ్రూఫ్2 కోచింగ్ కోసం మెరిట్ ఆధారంగా పారదర్శక ఎంపిక విధానం ఉంటుందని మంత్రి తెలిపారు. కోచింగ్ సెంటర్ల ఒక హైదరాబాద్కు మాత్రమే పరిమితం కాకుండా తెలంగాణలోని ప్రతి జిల్లాకు విస్తరించేలా దీర్ఘకాలిక ప్రణాళిక చేస్తామని మంత్రి తెలిపారు. ఆత్మవిశ్వాసం పెంచే విధంగా మార్గదర్శకాలు..ఎస్సీ యువతలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా మార్గదర్శకాలు రూపొందించి ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీల ప్రతినిధిత్వం పెరిగే విధంగా ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. కోచింగ్ సెంటర్లను అకాడమిక్ ఎక్సలెన్స్ సెంటర్స్ తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు. తమిళనాడు మోడల్గా అత్యాధునిక సదుపాయాలతో నూతన భవనాలు నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. పేద విద్యార్థి నుంచి ఒక మంచి అడ్మినిస్ట్రేటర్గా (పరిపాలకుడిగా) తీర్చిద్దిదాలనే అనే సంకల్పంతో మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అలాగే మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీ...

**- అసలైన లబ్ధిదారునికి చెందని ఇళ్ల పట్టాలు..**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో విజిలెన్స్ అధికారులు దినేష్ రెడ్డి ప్రశాంత్ రావు శుక్రవారం రోజు గత ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు లో భాగంగా ఇండ్ల పంపిణీ లో మిగిలి ఉన్న 38 డబుల్ బెడ్రూం ఇళ్లలో అక్రమంగా ఉంటున్నారని ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు శుక్రవారం రోజు తనిఖీ చేపట్టారు తనిఖీల్లో భాగంగా వారి దగ్గర నుండి ఆధార్ కార్డు మీకు ఇల్లు మంజూరు సంబంధించిన పలు వివరాలు లబ్ధిదారులు నుండి సేకరించారు ఇట్టి విషయంపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని అధికారులు తెలిపారు
అసలైన లబ్ధిదారునికి చెందని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పట్టాలు..
మాకు ఏమీ లేదు మేము అన్ని విధాల ఉండేవారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పట్టాలు మంజూరు చేశారని వారు ఇంతవరకు ఈ డబుల్ బెడ్ రూమ్ లో నివసించడం లేదని..? కిరాయిలకు ఇస్తున్నారని ...లబ్ధిదారులు ఆరోపణ చేస్తున్నారు, ఏమీ లేక మేము ఈ డబుల్ బెడ్ రూమ్ లో ఉంటున్నామని ఇప్పుడు తనిఖీలని అంటూ మమ్మల్ని పిలిపించారని అసలైన లబ్ధిదారు ఎవరో నిజాలు తేల్చాలని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారునికి ఇల్లు మంజూరు చేయాలని కోరుచున్నారు

## 2 లక్షల 50వేల విలువ గల ఎల్వోసినీ మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్




మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 27 వేములవాడ
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన మారుపాక దేవరాములు కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేల రూపాయలు, ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం.

**- డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి.**
**- అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.**
**- మద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ కు పాల్పడితే కఠిన చర్యలు.**
**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్స్ సహకారంతో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈవైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శిబిరాన్ని ప్రారంభించి,అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు,మందులు అందజేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...
డ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని,ప్రతి వాహనాదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు.
దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.స్పష్టమైన చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు.
వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే సందర్భాల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈసందర్భంగా ఎస్పీ అశ్విని హాస్పిటల్ యాజమాన్యానికి,డాక్టర్ అభినెయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, సిబ్బంది వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.




# రాష్ట్రం అంతా అవినీతిమయం

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి కార్యాలయం మొదలు కిందిస్థాయి ఉద్యోగి వరకు రెవెన్యూ శాఖలో అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే హరీష్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు జవాబు దారి తనం లేకుండా పోయిందన్నారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు బుట్ట దక్కలు చేశారని మండిపడ్డారు. ధరణిలో రిజిస్ట్రేషన్ అయిన వారం రోజుల్లో రైతుకు ర పాసుబుక్ అందిస్తే.. భూభారతి వచ్చిన తర్వాత ఆరు నెలలైనా రైతులకు పాసు బుక్కులు అందించడం లేదని మండిపడ్డారు. అఫిడవిట్ పేరిట సాదా బైనామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉరివేసిందని మండిపడ్డారు. అధికారంలోకొస్తే సాదా బైనామాను ఉచితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నిండా మంచిదన్నారు. 58,59 పెండింగ్ పెట్టి గోస పెడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 6 లక్షల 20 వేల మంది రైతులకు సాదా బైనామాలకు పట్టాలు అందించినట్లు గుర్తు చేశారు. రెండో దశలో 9 లక్షల 26 వేల అప్లికేషన్లు వస్తే కోర్టు స్టే మూలంగా పెండింగ్లో పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్టే వికెట్ అయినప్పటికీ అఫిడవిట్ పేరిట సాదా బైనామా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉరివేసిందన్నారు.సాదా బైనామాలకు ఉరి, 58,59 పెండింగ్ స్లాట్ క్యాన్సిల్ అయిన వారికి డబ్బులు ఇవ్వకుండా 2 సంవత్సరాలుగా ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని అన్నారు. నిషేధిత భూములు నచ్చితే సక్రమం నచ్చక పోతే అక్రమం అన్న చందంగా తయారైందన్నారు. కోర్టు హెచ్చరించిన నిషేధిత భూముల వివరాలు ఆన్లైన్ లో ఎందుకు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. నిషేధిత భూముల వివరాలు అన్ లైన్ చేయాలని డిమాండ్ చేశారు. నిషేధిత భూములు గతంలో 10 శాతం ఉంటే దాదాపు 20 శాతం దాటిందన్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు ఇవ్వక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో 26 వేల మంది వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేసినట్లు గుర్తు చేశారు.

# “జాతీయ సైన్స్ దినోత్సవం పై ప్రత్యేక కథనం

- ప్రముఖ జీవ శాస్త్ర నిపుణులు యాచారేణి కనకయ్య జిల్లా పరిషత్ పాఠశాల మార్పడగ
- రామన్ ఎఫెక్ట్: ఒక శాస్త్రీయ ఆవిష్కరణ.. ఉగ్రవాదంపై ప్రపంచ ఆయుధంగా ఎలా మారింది?”
- రామన్ స్పెక్ట్రోస్కోపీ: సి.వి.రామన్ ఆవిష్కరణ ద్రవ ప్రేలుడు పదార్థాలను వాడే ఉగ్రవాదులపై ప్రపంచ ఆయుధంగా ఎలా మారింది?

మేకార్థి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి ఫిబ్రవరి 27

దాదాపు 830 కోట్ల ప్రపంచ జనాభా, కిక్కిరిసిన రైల్వే స్టేషన్లు, బిజీగా ఉండే విమానాశ్రయాలు మరియు కుంభమేళా, అమర్‌నాథ్ యాత్ర వంటి భారీ ఆధ్యాత్మిక సమావేశాల మధ్య భద్రతను కాపాడటం అనేది కత్తి మీద సాము లాంటిది. శత్రువు కంటికి కనిపించని (ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజెస్) రూపంలో దాగి ఉన్నప్పుడు, మన బాంబ్ స్క్వాడ్లు ప్రతి సెకను అప్రమత్తంగా ఉండాలి. అందుకే నేడు మన భద్రతా దళాలు కేవలం ధైర్యం మీదనే కాకుండా, ‘రామన్ స్పెక్ట్రోస్కోపీ’ వంటి హై-టెక్ ఆయుధాలను ఉపయోగించి ఈ అదృశ్య ముప్పుతో పోరాడుతున్నాయి. రైల్వే స్టేషన్‌లో ఉన్న అనాథ బ్యాగ్ అయినా లేదా అక్రమంగా తరలిస్తున్న రసాయనాలైనా, వాటిని తెరవకుండా లేదా కనీసం తాకకుండానే పరీక్షించేలా ఈ సాంకేతికత ద్వారా సాధ్యం అవుతుంది. అసలు ఈ “రామన్ స్పెక్ట్రోస్కోపీ” సాంకేతికత ఇంతగా వాడుకలోకి రావడానికి ప్రధాన కారణం 2006లో లండన్ హీత్రూ విమానాశ్రయంలో జరిగిన ఒక భయంకరమైన కుట్ర. 10 విమానాలను లక్ష్యంగా చేసుకుని, సుమారు 3000 మంది ప్రయాణికుల ప్రాణాలను తీయాలని ఉగ్రవాదులు ప్లాన్ చేశారు. 9/11 దాడులను తలపించే ఈ భారీ ఉగ్రవాద కుట్ర నేపథ్యంలోనే “రామన్ స్పెక్ట్రోస్కోపీ” తెరపైకి వచ్చింది. భారతీయ శాస్త్రవేత్త సి.వి.రామన్ కనుగొన్న “రామన్ ఎఫెక్ట్”ను ఉపయోగించుకుంటూ, ఈ సాంకేతికత ప్రపంచవ్యాప్తంగా బాంబులను మరియు ఉగ్రవాద కుట్రలను పసిగడుతూ లక్షలాది ప్రాణాలను కాపాడుతోంది. 2006 లండన్ హీత్రూ విమానాశ్రయ ఉగ్రకుట్ర భగ్నం ఆగస్టు 10, 2006 తెల్లవారుజామున 4:00 గంటలకు, లండన్‌లోని హీత్రూ విమానాశ్రయం వేలాది మంది ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. కొత్తగా పెళ్లైన జంటలు, వృద్ధులు, మేధావులు అందరూ అమెరికా వెళ్లే తమ విమానాల కోసం వేచి చూస్తున్నారు. అంతా సాధారణంగానే సాగుతున్నట్లు కనిపిస్తున్నా, తెర వెనుక ఒక భయంకరమైన కుట్ర రూపుదిద్దుకుంటోంది. మాస్టర్ మైండ్, అల్ ఖైదా ఉగ్రవాది అలీ అబ్దుల్లా అహ్మద్‌తో సహా ఏడుగురు ఉగ్రవాదులు, ఆగస్టు 10న గాలిలో ఉన్న 10 విమానాలను పేల్చివేయాలనే ఘోరమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అమెరికాపై జరిగిన 9/11 దాడులను తలపించేలా ఉన్న వీరి వ్యూహం అత్యంత భీకరమైనది. వారు తమ మిషన్ కోసం సాఫ్ట్ డ్రింక్ బాటిళ్లను ఎంచుకున్నారు. వాటి సీల్స్ పగలకుండానే, హైపోడెర్మిక్ సూదులను ఉపయోగించి పానీయాన్ని బయటకు తీసి, దాని స్థానంలో ‘హెక్సామెథిలిన్ ట్రైపెరాక్సైడ్ డయామిన్’ అనే ద్రవ బాంబును నింపారు. సాధారణ ఎక్స్-రే యంత్రాలకు ఇది కేవలం ఒక హాని లేని ద్రవంలాగే కనిపిస్తుంది. కానీ ప్రయాణ మధ్యలో సుమారు 3,000 మంది ప్రయాణికులను ఆవిరి చేస్తూ, ఆకాశాన్ని శ్మశానంగా మార్చడమే ఈ కుట్ర అసలు ఉద్దేశ్యం. అయితే, దాదాపు 3000 మంది ప్రయాణికులతో వెళ్తున్న 10 విమానాలను లక్ష్యంగా చేసుకున్న ఈ ఘోరమైన ఉగ్రవాద కుట్రను బ్రిటిష్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఒక రహస్య ఆపరేషన్ ద్వారా భగ్నం చేసింది. ఈ ఉగ్రవాద ముఠా కార్యకలాపాలను అప్పటికే నిఘాలో ఉంచింది. ఉగ్రవాదుల కదలికలను గమనించడానికి అధికారులు రహస్య కెమెరాలు మరియు మైక్రోఫోన్లను ఉపయోగించారు. అందుకే వారు ఆ ప్లాన్‌ను అడ్డుకోగలిగారు. కుట్ర అమలు కావడానికి ముందు రోజు రాత్రి, అంటే ఆగస్టు 9, 2006న బ్రిటిష్ పోలీసులు లండన్, బర్మింగ్‌హామ్ మరియు హై వైకోంబ్ ప్రాంతాలలో మెరుపు దాడులు చేసి 24 మంది అనుమానితులను అరెస్టు చేశారు. సాఫ్ట్ డ్రింక్ లేదా సోడా బాటిళ్ల రూపంలో ద్రవ ప్రేలుడు పదార్థాలను అక్రమంగా తరలించి పేల్చివేయాలన్న వారి భారీ వ్యూహాన్ని ఈ విధంగా చిత్తు చేశారు. ద్రవ ప్రేలుడు పదార్థాలను కనిపెట్టే రామన్ స్పెక్ట్రోస్కోపీ ఈ భారీ మరియు భయంకరమైన కుట్ర తర్వాత, ఇలాంటి (ద్రవ) బాంబులను గుర్తించగల సాంకేతికత అవసరం ప్రపంచానికి ఏర్పడింది. సరిగ్గా అప్పుడే సి.వి.రామన్ కనుగొన్న ‘రామన్ ఎఫెక్ట్’ ఆధారంగా పనిచేసే ‘రామన్ స్పెక్ట్రోస్కోపీ’ తెరపైకి వచ్చింది. ఈ పరికరం ఒక నిర్దిష్ట తరంగదైర్ఘ్యం కలిగిన లేజర్ కాంతిని గుర్తుతెలియని పదార్థంపైకి పంపుతుంది. ఈ కాంతి ప్లాస్టిక్ కవర్లు లేదా గాజు సీసాల గుండా సులభంగా ప్రయాణించగలదు. ఆ కాంతి లోపల ఉన్న పదార్థంలోని అణువులను తాకినప్పుడు, ‘రామన్ స్కాటర్’ అనే ప్రక్రియ జరుగుతుంది. సరళంగా చెప్పాలంటే, లోపల ఉన్న అణువుల కదలికల ఆధారంగా ఆ కాంతి తన స్వభావాన్ని మార్చుకుంటుంది. దీనివల్ల కంటైనర్‌ను తెరవకుండానే, కనీసం ముట్టుకోకుండానే లోపల ఏముందో మనం ఖచ్చితంగా తెలుసుకోవచ్చు. ప్రతి మనిషికి ఒక విలక్షణమైన వేలిముద్ర ఉన్నట్లే, ప్రతి రసాయనానికి (ఉదాహరణకు లేదా హైడ్రోజన్ పెరాక్సైడ్ వంటివి) తనదైన ఒక “స్పెక్ట్రల్ ఫింగర్ ప్రింట్”ఉంటుంది. వీటిలోని పరమాణు బంధాలు ఎన్నటికీ మారవు. రామన్ పరికరం ఈ ప్రత్యేకమైన నమూనాను గుర్తించి, లోపల ఉన్న పదార్థం ద్రవమా, జెల్లా లేదా పౌడరా అనే విషయాన్ని అత్యంత ఖచ్చితత్వంతో చెబుతుంది. ప్రస్తుత కాలంలో రామన్ స్పెక్ట్రోస్కోపీ వినియోగం నేటికీ దర్యాప్తు సంస్థలకు రామన్ సాంకేతికత ఎంతగానో సహాయపడుతోంది. ఘటనా స్థలంలో లభించే అతి సూక్ష్మమైన కణాలను విశ్లేషించడం ద్వారా, ఆ బాంబు తయారీకి ఏ రసాయనాలను వాడారు మరియు దానిని ఎక్కడ తయారు చేసి ఉండవచ్చు అనే విషయాలను నిపుణులు



గుర్తిస్తారు. ఉదాహరణకు, 2010లో జరిగిన పూణే జర్మన్ బేకరీ పేలుడు సమయంలో, ఫోరెన్సిక్ బృందాలు రామన్ అనలైజర్లను ఉపయోగించి అక్కడ మిగిలిన సూక్ష్మ అవశేషాలను అధ్యయనం చేశాయి. అవి మరియు అమ్మోనియం నైట్రేట్ మిశ్రమమని ఈ టెక్నాలజీ ద్వారానే ధృవీకరించారు, ఇది నేరస్థుల నెట్‌వర్క్‌ను పట్టుకోవడంలో దర్యాప్తు సంస్థలకు ఎంతో సహాయపడింది. ప్రపంచం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే మాఘ మేళా, చార్ ధామ్, కుంభమేళా మరియు అమర్‌నాథ్ యాత్ర వంటి భారీ ఆధ్యాత్మిక సమావేశాలలో ద్రవ ప్రేలుడు పదార్థాలను గుర్తించడానికి కూడా దీనిని ఉపయోగిస్తున్నారు. శతాబ్ద కాలం క్రితం, పదార్థం గుండా వెళుతున్న కాంతిలో కలిగే ఒక స్వల్ప మార్పును సి.వి.రామన్ గమనించారు. దాన్నే మనం “రామన్ ఎఫెక్ట్” అని పిలుచుకున్నాం. తన ఆవిష్కరణ ఒకరోజు మానవాళికి మరియు సామూహిక హత్యాకాండలకు మధ్య రక్షణ కవచంలా నిలుస్తుందని ఆయన ఆనాడు ఊహించి ఉండరు. కానీ నేడు, రామన్ ఎఫెక్ట్ ఆధారంగా పనిచేసే ‘రామన్ స్పెక్ట్రోస్కోపీ’, ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన ఉగ్రవాద వ్యతిరేక ఆయుధాలలో ఒకటిగా నిశ్శబ్దంగా అవతరించింది. కంటికి కనిపించని ద్రవ బాంబులను గుర్తిస్తూ, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లను కాపాడుతూ.. కిక్కిరిసిన తీర్థయాత్రలు మరియు బహిరంగ సభలలో లక్షలాది మంది ప్రాణాలకు భరోసాగా నిలుస్తోంది.

# ఉజ్వాలా ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 ముస్తాబాద్

మద్దికుంట గ్రామం లో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు కదిరే తిరుపతి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మద్దికుంట గ్రామసర్పంచ్ దొంకుల రాజమళ్ళవ్వ ఉపసర్పంచ్ జింక మల్లేశం మాజీ శరత్ రావు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మెరుగు హన్మంత్ గౌడ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,కరికే దాసు,తాంద్ర రాంగోపాల్,అనిల్,వేణు బీజేపీ కుటుంబ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 వేములవాడ



ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు.వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో శుక్రవారం కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పరిశీలనలో తహసీల్దార్ జయంత్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

# తిమ్మక పల్లి గ్రామంలో అభివృద్ధి పనుల పరిశీలన.

మెకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



రాయపోల్ మండలం తిమ్మకపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరియు గ్రామపంచాయతీ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిని అధికారులతో సమీక్షించి, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.గ్రామ అభివృద్ధికి విద్యాసంస్థలు, మౌలిక వసతులు కీలకమని పేర్కొంటూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు సమయానికి పూర్తి కావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ సమావేశంలో యాంత్రికంగా కాదు... ఒక భావోద్వేగ బంధంతో పాల్గొన్నాను: సీఎం రేవంత్ రెడ్డి

- శిక్షణ పూర్తి చేసుకున్న గ్రూప్-1, 2 అధికారులతో సీఎం రేవంత్ భేటీ
- ముఖ్యమంత్రిగా కాకుండా పెద్దన్నలా కలిశానన్న రేవంత్
- నియామకాలను అడ్డుకునేందుకు జరిగిన కుట్రలను ఛేదించామని వెల్లడి
- పేదలకు సేవ చేయాలని యువ అధికారులకు సూచన
- ప్రభుత్వ ఉద్యోగులపై ఉన్న నానుడిని చెరిపేయాలని పిలుపు

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర తొలి గ్రూప్-1, గ్రూప్-2 అధికారులుగా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న యువ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సమావేశానికి తాను ముఖ్యమంత్రిగా కాకుండా, ఆ యువ అధికారులకు ఒక పెద్దన్నగా వచ్చానని, యాంత్రికంగా కాకుండా పూర్తి భావోద్వేగ బంధంతో మాట్లాడానని ఆయన తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్న యువ సోదర, సోదరీమణులను కలవడం గొప్ప అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు.ఈ నియామకాలకు సంబంధించి జరిగిన న్యాయపోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. కొందరు దుష్టశక్తులు ఈ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేందుకు న్యాయవ్యవస్థ ద్వారా ప్రయత్నించాయని ఆరోపించారు. వారి టాలెంట్‌ను తక్కువ చేస్తూ, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలు చేశారని విమర్శించారు. అయితే ప్రజా ప్రభుత్వం గట్టిగా నిలబడి, అదే న్యాయపోరాటంతో ఆ కుట్రలను ఛేదించిందని, అభ్యర్థుల జీవితాల్లో



వెలుగులు నింపడం తనకు పూర్తి సంతృప్తినిచ్చిందని వివరించారు. ఈ విజయం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.అత్యంత పేదరికం నేపథ్యం నుంచి, తల్లిదండ్రుల చెమట చుక్కల స్ఫూర్తితో ఈ యువత ఉన్నత స్థాయికి ఎదగడం అద్వితీయమైన అనుభూతినిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సొంత గడ్డకు సేవ చేసేందుకు వారు సిద్ధమవడం ఎంతో గర్వకారణమని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులపై సమాజంలో ఉన్న ‘గరం, నరం, బేషరం’ అనే నానుడిని ఈ యువ అధికారులు తమ పనితీరుతో తప్పు అని నిరూపించాలని ఆకాంక్షించారు. ఉద్యోగంలో చేరిన రోజున ఏ అంకితభావంతో ఉంటారో, ఉద్యోగ విరమణ చేసే రోజు వరకు అదే స్ఫూర్తితో పేదలకు సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులుగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు.


# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



రాయపోల్ మండలంలో అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి . అకాల వర్షాలకు పంటలు నష్టపో యిన రైతులను ఆదుకుంటామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. రాయపోల్ మండలం కేంద్ర పరిధిలోని ఇటీవలే కురిసిన అకాల వర్షానికి పంట నష్టన్నీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యటించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు చేతి కందిన పంట నష్టపోవడం ఎంతో బాధాకరమని, మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పువ్వు, బీర్నీస్ పంటలు దెబ్బతిన్నాయని దీంతో రైతులకు నష్టం జరిగిందని, రైతులు అధైర్య పడవద్దని, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా నష్టపోయిన రైతులు నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ాపీజ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, రాయపోల్ మండల అధ్యక్షులు తప్పట సుధాకర్, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, కిష్టారెడ్డి,యువ నాయకులు జాల దుర్గాప్రసాద్ ముదిరాజ్, తిమ్మకపల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి, సయ్యద్ నగర్ సర్పంచ్ మహమ్మద్ అప్సర్,రామారం సర్పంచ్ ఉషిగారి స్వామి, విజయభాస్కర్ రెడ్డి, రెడ్డబోయిన గోపాల్, యాదవ రెడ్డి, ఉషానగళ్ళ స్వామి, ఎలుక కృష్ణ, యూసుఫ్ చిన్న మాసంపల్లి లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, నరసింగరావు, ఇప్ప మల్లేష్, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# కాకతీయ స్కూల్ ఘనంగా కల్చరల్ డే

మేకార్థి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి ఫిబ్రవరి 27

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ప్రతి ఏటా నిర్వహించే “కల్చరల్ డే” సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుండి సంస్కృతి సంప్రదాయాలను ఎంతైనా నేర్చుకోవాలని తెలిపారు. సమాజం మనకేమిచ్చిందని కాదు.. సమాజానికి మనం ఏం చేస్తున్నామో.. ప్రతి వ్యక్తి గుర్తెరిగి నడుచుకోవాలి అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలో ఆధ్యాత్మిక ప్రదర్శనలు చేయడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. విలువలతో కూడిన విద్యను కాకతీయ హైస్కూల్ అందించడం ఆనందదాయకమన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉదయం నుండి వివిధ వేషాధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా ఉల్లాసంగా గడపడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కూడా పలకడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం.

## రాయపోల్.లో నూతన ఇందిరమ్మ ఇల్ల గృహప్రవేశం



లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి రాయపోల్ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మంగలి గోపాల్ వరలక్ష్మి . నూతన గృహప్రవేశానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా గృహ యజమానికి నూతన వస్త్రాలు అందజేశారు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులు సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి దౌల్తాబాద్ రాయపోల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పట సుధాకర్, యువ నాయకులు జాల దుర్గాప్రసాద్ ముదిరాజ్, కిష్టారెడ్డి, రాయపోల్ సర్పంచ్ మహమ్మద్ అప్సర్, సోలిపేట ప్రసాద్ రెడ్డి . పాల్గొన్నారు.

## మందులను పంపిణి చేస్తున్న సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్ )



గొల్లపల్లి గ్రామంలో ఉచితంగా పశువులకు వైద్య పరీక్షలు చేసిన అధికారులు

– మెకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27

నేడు ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్ ) గారి ఆధ్వర్యంలో పశు వైద్య అధికారుల బృందం పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, పశు వైద్య అధికారి ఇందిరా, పూర్ణచంద్రిక, ఉప సర్పంచ్ ఓరుపుల లక్ష్మన్, వార్డ్ సభ్యులు పత్రీ అంజయ్య, దాసరి ఎల్లయ్య, రడం నాగయ్య, సూపర్ వైజర్ రాములు, గోపాల మిత్ర సభ్యులు రంజాన్, రాజయ్య, ఏ సు రెడ్డి పశు వైద్య అధికారులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## 24 వేల రూపాయలు అందజేత.



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన అంబేద్కర్ నగర్ నివాసి చుంచు అశోక్ గారి కుమారుడు చుంచు వివేక్ ఇటీవల అనారోగ్యం బాగా లేకపోవడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు కానీ పేద నిరుపేద కుటుంబం అవడం వల్ల వైద్యం ఖర్చులు భరించలేని పరిస్థితిలో చుంచు అశోక్ కుటుంబం ఉండడంవల్ల వారి కుమారుడి ఆరోగ్యం బాగుపడాలంటే లక్షలతో కూడుకున్న వ్యవహారం దానికి స్పందించిన చేర్యాల హెల్పింగ్ హాండ్స్ అంబేద్కర్ నగర్ వారి సహకారంతో చాలామంది దాతల నుండి సేకరించిన మొత్తం 24 వేల రూపాయలను చుంచు అశోక్ కుటుంబానికి అందించడం జరిగింది. ఆరోగ్యం బాగు పడువరకు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల సహకారం ఉంటుందని వారికి తెలియజేస్తూ మేము పెట్టిన పోస్ట్ ద్వారా స్పందించి సహకారం అందించిన ప్రతి ఒక్క దాతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఎవరికీ ఆపద వచ్చినా మనమందరం ఇలాగే ఐకమత్యంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడుకునే విషయంలో ముందుండాలని కోరుకుంటూ నేను పెట్టిన పోస్ట్ చూసి స్పందించి సహకారం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కలెక్టర్ ను కలిసిన పీఎంశ్రీ నోడల్ అధికారి

మేకార్తి దినపత్రిక ,ఫిబ్రవరి 27 రాజన్న సిరిసిల్ల జిల్లా బండారి నాగరాజు జిల్లా స్టాపర్



కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను పీఎంశ్రీ నోడల్ అధికారి ప్రవీర్ కుమార్ శుక్రవారం కలిసారు. పీఎం శ్రీ కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో అమలు అవుతున్న కార్యక్రమాలను పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్ పరిశీలించేందుకు వచ్చి.. కలెక్టర్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మర్యాద పూర్వకంగా కలువగా, పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా పీఎంశ్రీ కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు, వివిధ నిర్మాణ పనులపై చర్చించారు.

# జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు

## పార్లమెంట్ కోఆర్డినేటర్ గా బేతి మహేందర్ రెడ్డి.

– మంద జయ ప్రకాష్ రెడ్డి.
ఫిబ్రవరి 27.

– జనసేన సభ్యత్వ నమోదు చేసుకోండి – 5 లక్షల భీమా పొందండి.
– తెలంగాణలోనే కరీంనగర్ ను జనసేన సభ్యత్వ నమోదులో అగ్రభాగాన నిలుపుతాం.
– అవినీతి, అక్రమాల పై, ప్రజా సమస్యల పై పోరాటమే జనసేన లక్ష్యం.
– కరీంనగర్ లో వాహనదారులకు అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించాలని జనసేన డిమాండ్.
– పార్టీల అగ్ర నేతల అంతర్గత ఒప్పంద రాజకీయాలను ప్రజల ముందు ఎండగట్టుతాం.
– జనసేన పార్టీ సభ్యత్వ నమోదు పార్లమెంట్ కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి వెల్లడి.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించి, సభ్యత్వ నమోదుకు రూ.2 కోట్లు విరాళం అందించి, తొలి సభ్యత్వాన్ని పవన్ కళ్యాణ్ తీసుకున్నారని నూతనంగా నియామకమైన కరీంనగర్ పార్లమెంట్ సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. జనసేన పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ఎవరైతే ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటారో వారిని "ఉద్యమి"గా, పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీ సిద్ధాంతాలకి ఆకర్షితులను చేసి సభ్యత్వ నమోదు చేసేవారిని "సాధక్"గా, జనసేన పార్టీ చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధా శక్తిని, సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని "ప్రదాత"గా పిలుస్తామని శ్రీ పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ ప్రకటించడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో ప్రైవేట్ ఉద్యోగులను, వివిధ రకాల యూనియన్ లను, వివిధ కుల సంఘాలను, చిన్న చిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారులు, వర్తక, వాణిజ్య వ్యాపారాలు చేసుకునే వారి నుంచి కూలి పనులు చేసుకునే వారిదాకా, ముఖ్యంగా యువత, మహిళలను భారీ సంఖ్యలో ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగస్వాములు చేయాడమే లక్ష్యంగా, సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ?5 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కూడా కల్పిస్తామని, ఇంత మొత్తం భీమా ఏ రాజకీయ పార్టీ ఇవ్వట్లేదని పేర్కొంటూ, అలాగే జనసేన పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకొని, పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేవారే ముఖ్యమని, అలాంటి వారే పార్టీకి అవసరమని పేర్కొంటూ కరీంనగర్ ను తెలంగాణలోనే సభ్యత్వ నమోదులో అగ్రభాగాన నిలుపుతామని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ లో వివిధ అభివృద్ధి ముసుగులో జరుగుతున్న పనులలో అవకతవకల పై, అవినీతి, అక్రమాల పై ఎప్పటికప్పుడు నిలదీస్తూ, ప్రజా సమస్యల పై పోరాటం చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీ పని చేస్తుందని, అలాగే వివిధ రాజకీయ పార్టీల అగ్ర నేతలు వారి వ్యక్తిగత ఆర్థిక స్వప్రయోజనాల కోసం, అధికారం, హోదాల కోసం అంతర్గత ఒప్పంద రాజకీయాలను ప్రజల ముందు ఎండగట్టుతామని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. మరి ముఖ్యంగా స్మార్ట్ సిటీగా పేర్కొంటున్న కరీంనగర్ లోని కళాభారతి ప్రక్కన వాహనదారులకు అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించే విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కార్పొరేటర్ గా ఉన్న సమయంలో అనేక సార్లు తొలగించాలని డిమాండ్ చేసిన విషయం అందరికి తెలిసిందేనని, కానీ నేడు 2019 నుండి పార్లమెంట్ సభ్యునిగా, బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా, నేడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి భాధ్యతల్లో కొనసాగుతున్న కూడా కనీసం అడ్డంగా ఈద్గా గోడ తొలగించే విషయంలో చొరవ తీసుకోకపోవడం సిగ్గుచేటని, ఈ విషయంలో ప్రజలు చర్చించుకుంటున్నారని, అలాగే కరీంనగర్ నగర పాలక సంస్థ పాలకవర్గం బిజెపి చేజిక్కించుకున్న విషయం అందరికి తెలిసిందేనని, నగర పాలక సంస్థ మొదటి సర్వసభ్య సమావేశంలో అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించాలని తీర్మానం చేసి ఆమోదం తెలిపే విధంగా మంత్రి బండి సంజయ్ కుమార్ పాలకవర్గానికి సూచించాలని డిమాండ్ చేస్తూ, వాహనదారుల ఇబ్బందులను, ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నేత బేతి మహేందర్ రెడ్డి బండి సంజయ్ కుమార్ ను డిమాండ్ చేశారు.కరీంనగర్ పార్లమెంట్ జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకు కోఆర్డినేటర్ గా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్ కే సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు రాధారం రాజలింగం లకు బేతి మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కందుల రాజీ రెడ్డి, శివ రెడ్డి, పెంటాల మహేష్, పొన్నాల తిరుపతి, వోద్నాల రాజు, జంగ మహేష్, వీర్ల శ్రీనివాస్ రావు, సిరిసిల్ల రాము, కందకట్ల స్వరూప, చింటూ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం కావాలి






– సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
– విద్యార్థులు గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
– విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించాలి.

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 27 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం కావాలని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి విద్యార్థులకు పిలుపునిచ్చారు.అరైవ్–అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు అగ్రహారం వద్ద గల కె–కన్వెన్షన్ హాల్లో, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ,ట్రాఫిక్ నియమలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఏఎస్పీ గారు మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం వలన రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. జిల్లాలో ఎస్పీ గారి ఆదేశాల మేరకు అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా వాహనం నడిపే సమయాల్లో హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, తప్పని సరి అని, అతివేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపడం,ర్యాష్ ,రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అత్యవసరం..ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచిత లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారం ఎవరికీ పంచుకోవద్దని హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యానికి, కుటుంబానికి మరియు సమాజానికి హానికరమని వివరించారు. మత్తు పదార్థాల వ్యసనం చట్టపరమైన చర్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.మహిళల రక్షణ కోసం జిల్లా షీ టీమ్ సేవలు..మహిళల భద్రత కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలు,విద్యార్థులు ఎలాంటి వేధింపులు గురైన నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.మహిళల భద్రతకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు,షీ టీమ్ ఏ ఎస్.ఐ ప్రమీల సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 3న వేములవాడ రాజన్న ఆలయం మూసివేత



మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 27 వేములవాడ

చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3న ఉదయం వేములవాడ రాజరాజేశ్వరస్వామి, భీమేశ్వరస్వామి ఆలయాలను మూసివేయనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. మార్చి 3న ఉదయం ప్రాతఃకాల పూజ అనంతరం రాజన్న ఆలయంతోపాటు అన్ని అనుబంధ దేవాలయాలను మూసివేస్తారు.అదే రోజు రాత్రి 7 గంటలకు సంప్రోక్షణ అనంతరం యధావిధిగా పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మ.3:30కు ప్రారంభమై పాక్షిక చంద్రగ్రహణం సా.6 గంటలకు ముగుస్తుంది.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ లక్ష్యంగా తీర్మానాలు చేయండి.

- చేర్యాల పట్టణ ప్రజలే పాలకవర్గానికి అధిష్టానం.
- జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడమే ఏకైక లక్ష్యంతో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేసి ప్రభుత్వానికి అందజేయాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ సూచించారు. శుక్రవారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి 45మంది అభ్యర్థులు పోటీలో పాల్గొన్నారని, కేవలం 12 మందిని మాత్రమే కౌన్సిలర్లను పరిపాలన కోసం పంపించారన్నారు. ఆయా పార్టీలు బీఫాములు ఇచ్చినప్పటికీ 12 మందిని మాత్రమే ఆచితూచి ఏరి కోరి కౌన్సిలర్లుగా ఎన్నుకున్నారు. కాబట్టి ప్రజలే మీకు అధిష్టానం అని భావించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత ప్రజల ఆశయం కోసమే పని చేయాలి తప్ప మీ పార్టీల ప్రయోజనం కోసమే, మీ నాయకుల మెప్పు కోసమో పనిచేయకూడదని సూచించారు. అందులో భాగంగానే ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయినటువంటి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం మొదటి కౌన్సిల్ సమావేశంలోనే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. అలాగే చేర్యాల పట్టణానికి ల్యాండ్ మార్కు అయినటువంటి పట్టణం నడిబొడ్డున గతంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ స్థలంలోనే మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించాలని, అంతేకాకుండా నిజాం ప్రభుత్వం నుండి ఉన్నటువంటి ఆస్పత్రిలో బస్తీ దవాఖాన గా మార్చి కొనసాగించాలన్నారు. గత పాలకవర్గంలో జరిగినటువంటి తప్పిదాలను సరిదిద్దే క్రమంలో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారుల కుటుంబాలు చిన్న భిన్నం అయ్యారని, వారికి పునరావసం కల్పించడానికి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని కోరారు. మేము ఎలాంటి జీతభత్యాలు కానీ గౌరవ వేతనాలు లేకుండా స్వయం ప్రకటిత చౌకీదర్ నని అన్నారు. ఎలాంటి భేషాజాలకు అనుమానాలకు తావులేదని మా చివరి ఊపిరి ఉన్నంతవరకు చేర్యాల ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష కోసం ఆత్మగౌరవం కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలతోటి సంబంధం ఉన్నటువంటి రాజకీయ పార్టీలు, నాయకులు ఈ ప్రాంతాన్ని విస్మరిస్తే ఎంతటి వారినైనా జేఏసీ ప్రశ్నిస్తుందని పేర్కొన్నారు. రేపటి రోజుల్లో జేఏసీని మరింత పటిష్ట పరిచి 2026 లోపు రెవెన్యూ డివిజన్ సాధించడం కోసం మడమ తిప్పని పోరాటం చేస్తున్నామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు జేఏసీలో భాగస్వాములై కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, తాడెం వెంకట స్వామి, సుందరగిరి భాస్కర్, ఈరి భూమయ్య, బోదాసు మైసయ్య, రామగళ్ల నరేష్, బెల్లపు నరేష్, ఉప్పల రాములు, గుండె ఉదయ్, పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపాలిటీ ఆత్మీయ సమ్మేళనం.





మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్ల పదవి స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి .ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పిఎంఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన ఆయన, చేర్యాల ప్రాంతం తెలంగాణ ఉద్యమం నుండి కేసీఆర్ వెంట బలంగా నడిచిందని, బీఆర్ఎస్‌కు ఇక్కడ బలమైన మద్దతు ఉందని కొనియాడారు.నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మున్సిపాలిటీలోని సమస్యలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ దీపాలు, ఆరోగ్య సౌకర్యాలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధిలో ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.చేర్యాల అంగడి బజారులో నూతనంగా నిర్మించబోయే మున్సిపల్ ఆఫీస్ కమర్షియల్ కాంప్లెక్స్‌తో వాణిజ్య సముదాయంగా మార్చి, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో నిధులు విడుదల చేయలేదని, కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరైన నిధులే ఇప్పటి వరకు ఉన్నాయని విమర్శించారు.అంతకుముందు మద్దూరు, ధూళిమిట్ట మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే పీఎంఆర్ గార్డెన్స్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూడా పంపిణీ చేశారు.ముఖ్యంగా, స్థానిక ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేర్యాలలో త్వరలోనే బస్తీ దవాఖాన ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రకటించారు. జిల్లా కలెక్టర్‌కు తెలియజేసినప్పుడు సానుకూల స్పందన వచ్చిందని, త్వరలోనే బస్తీ దవాఖాన ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు. ఇది ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తుందని, ఆరోగ్య సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఇది చేర్యాల ప్రజలకు, ముఖ్యంగా ఆరోగ్య రంగంలో ఒక గొప్ప మంచి వార్త! జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషికి స్థానిక ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

# రోడ్డు భద్రత,సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సాంస్కృతిక సారథుల ప్రచారం .

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బీజ్జురి రవికుమార్ తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో సాంస్కృతిక సారధి కళాబృందం సైబర్ నేరాలపై రోడ్డు భద్రత నియమాలపై గంజాయి నియంత్రణ పై కళాకారులు ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ బుడిగె జహంగీర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు యువత బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని కోరారు,శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి టీం లీడర్,పిల్లిట్ల శ్యామ్ సుందర్,సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,పిన్నింటి ప్రకాష్,ఎల్ల సిద్దులు,తండ బిక్షపతి, రాచపల్లి శైలజ తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.

# మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 19 మంది వ్యక్తులకి రూ. 1,94,000/- జరిమానా

లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన నలుగురు కి ఒక్కొక్కరికి రూ.5,000/- చొప్పున మొత్తం రూ.20,000/- జరిమానా

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 19 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 19 మందికి రూ. 1,94,000/- జరిమానా విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని నలుగురు కి ఒక్కొక్కరికి రూ.5,000/- చొప్పున మొత్తం రూ. 20,000/- జరిమాన విధించినారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సిరిసిల్ల జిల్లాకు తీన్మార్ మల్లన్న రాక మార్చి 4న రైతుల దీక్షకు సంపూర్ణ మద్దతు

- కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ ఉద్యమం సిరిసిల్ల జిల్లా కు వస్తున్న తీన్మార్ మల్లన్న
- దీక్షకు వస్తాను బి రైతులకు సంపూర్ణ మద్దతు : టిఆర్పి అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హామీ

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 27 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మానకొండూరు, సిరిసిల్ల నియోజకవర్గాలకు చెందిన 12 గ్రామాల ప్రజలు ఈరోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసి తమ సమస్యలను వివరించారు.కాళేశ్వరం ప్యాకేజీ పరిధిలోని 11/6 కెనాల్ పనులు అసంపూర్తిగా వదిలేయడం వల్ల 12 గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు. ఈ కెనాల్ పూర్తి అయితే దాదాపు 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ప్రస్తుతం నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.ఈ సమస్యపై గతంలో దాదాపు 19 రోజుల పాటు రిలే నిరాహార దీక్ష నిర్వహించగా, చివరి రోజు అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు వచ్చి 6 నెలల్లో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు కెనాల్ పూర్తి కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మళ్లీ పెద్ద లింగాపూర్ సబ్‌స్టేషన్ ఎదుట నిరాహార దీక్ష కొనసాగిస్తున్నామని, తమ దీక్షకు మద్దతుగా రావాలని తీన్మార్ మల్లన్న ను కోరారు.దీనిపై స్పందించిన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తానని, మార్చి 4న దీక్షా శిబిరానికి స్వయంగా హాజరై రైతులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తానని హామీ ఇచ్చారు.రైతులు మాట్లాడుతూ "మా సమస్యను పరిష్కరించేందుకు మీరు తప్ప మాకు ఇంకెవరూ లేరు, మా పక్షాన నిలబడి న్యాయం చేయాలి" అంటూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో 12 గ్రామాల రైతులు, గ్రామ ప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ అవగాహనలో భాగంగా ఉచిత కంటి పరీక్షా శిబిరం



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా, సిద్దిపేట పోలీస్ కమిషనర్ యస్. సాధన రష్మీ పెరుమాళ్, ఐ.పి.యస్ ఆదేశాల మేరకు, విపంచి ఆడిటోరియంలో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని యం.సుమన్ కుమార్, ఎ.సి.పి ట్రాఫిక్ ఆధ్వర్యంలో ట్రైనీ ఐ.పి.ఎస్ అయేషా ప్రారంభించారు.ట్రాఫిక్ పోలీసు విభాగము ప్రత్యేక చొరవతో పోలీసు శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్యంగా హెవీ వెహికిల్స్ అయిన బస్సు, లారీ, ఆటో మరియు ఇతర గూడ్స్ వాహన డ్రైవర్ల కోసం ఈ ఐ చెకప్ క్యాంప్ ఏర్పాటు చేయబడింది.సిద్దిపేట జిల్లాలో నేషనల్ మరియు స్టేట్ హైవేలు ఉండటంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. అలాగే కంటి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రైనీ ఐ.పి.ఎస్ అయేషా మాట్లాడుతూ, రోడ్డు భద్రతలో కంటి చూపు అత్యంత కీలకమని, ముఖ్యంగా హెవీ వాహన డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యాన్ని నిరంతరం పరీక్షించుకోవాలని సూచించారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఇటువంటి శిబిరాలు భవిష్యత్తులో కూడా నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.యం. సుమన్ కుమార్, ఎ.సి.పి ట్రాఫిక్ మాట్లాడుతూ, డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలు, జాగ్రత్తలు గురించి వివరించారు. రోడ్డుపై ప్రయాణించే ప్రజల ప్రాణాలు డ్రైవర్ల బాధ్యతలో ఉంటాయని, కాబట్టి ఏ పొరపాటు లేకుండా బాధ్యతాయుతంగా వాహనం నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట, దుబ్బాక మరియు గజ్వేల్ ప్రాంతాలకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లు సహా దాదాపు 300 మంది డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ట్రాఫిక్ విభాగ సిబ్బంది, హాస్పిటల్ వైద్యులు మరియు పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎ.సి.పి రవీందర్ రెడ్డి , సిద్దిపేట వన్ టౌన్ సి.ఐ వాసుదేవరావు , టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ , త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ రాజు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పథకాలు

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- బోయినపల్లి మండలం నర్సింగాపూర్ లో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం**
**- మత్స్య కార్మికులకు పరికరాల పంపిణీ**



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 27 బోయినపల్లి

మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆద్వర్యంలో బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో రూ. 8 లక్షల 91 వేలతో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శ్రీనివాస్, ఎన్ ఎఫ్ డీబీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ కన్నప్ప, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎస్వీ మురుగన్, జిల్లా మత్స్య అధికారి సౌజన్యతో కలిసి ప్రారంభించారు. నర్సింగాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి అందించారు. అనంతరం చేప పిల్లల పెంపకం చేసే యూనిట్ ను ప్రారంభించారు. చేప పిల్లల ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు చేప పిల్లలకు వేసే దాణా, మందులు, చేపల వేటలో వినియోగించే వలలు, పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఉపాధి పొందేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని వివరించారు. ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ చొప్పరి రాంచంద్రం, అధికారులు ప్రకాష్ ముత్తు, సునీల్ కుమార్, విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీచర్ల జీతాలు ఎక్కువ ఉన్నాయ్!

**- వారి జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా ఉన్నాయి.. తగ్గించండి**
**- ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీసేయాలి**
**- రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ నివేదిక**



మేకార్తి దినపత్రిక,

ప్రభుత్వ టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది జీతాలు మార్కెట్ ప్రమాణాల కంటే ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి క్రమబద్ధీకరించాలని రేవంత్ రెడ్డికి నివేదిక అందజేసిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి వారికి పెరుగుతున్న జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా మారాయని, దీంతో విద్యారంగం బలోపేతం చేయడం కష్టంగా మారుతుందని నివేదిక టీచర్ల జీతాలు తగ్గించడం ద్వారా మిగిలిన నిధులతో స్కూళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించవచ్చని నివేదికలో పేర్కొన్న విద్యా కమిషన్ ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీయాలని రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ సిఫార్సు

# పీఎంశ్రీ కార్యక్రమాల అమలు పరిశీలన






**- పలు విద్యాలయాల్లో పరిశీలించిన పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్**

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 27 తంగళ్ళపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ బండారి నాగరాజు

పీఎం శ్రీ కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో అమలు అవుతున్న కార్యక్రమాలను పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మోడల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయాలను సందర్శించారు. మోడల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయంలో పీఎంశ్రీ కింద అమలు చేస్తున్న కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఆయా పాఠశాలలో పూల మొక్కను నాటారు. పీఎంశ్రీ కింద జిల్లాలోని ఆయా స్కూల్ లలో చేపట్టిన పనులను త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులను పాఠ్యాంశాలతో పాటుగా అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపేట తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రదర్శనలు, ఇతర కార్యక్రమాలను అభినందించారు. అన్ని విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో రాణించేలా ప్రోత్సాహం అందించాలని సూచించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పీఎంశ్రీ అమలు పై సమీక్షించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, పాఠశాల విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్దన్ రావు, సమగ్ర శిక్ష రాష్ట్ర కోఆర్డినేటర్ విక్రమ్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ దబ్బెడ హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల మీద రాజకీయం చేసే వాళ్లకు ఈ రోజు చరిత్రే సమాధానం చెప్పింది



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి

కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం 'లిక్కర్ కుంభకోణం' అనే పేరుతో కూల్చివేయబడింది. ఆ కుట్రకు తప్పుడు కేసుకు రాజకీయంగా నష్టపోయింది మాత్రం శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితియే. న్యాయస్థానంలో కవిత కి న్యాయం లభించింది. అదే విధంగా మా బిఆర్ఎస్ నాయకులపై నమోదు చేసిన ప్రతి కేసు కూడా రాజకీయ కుట్రతో, అబద్ధాల పునాదిపై, కట్టుకథలుగా తయారైనవేనని తుదకు నిరూపితమవుతాయి. ఆ నిజం వెలుగులోకి వచ్చే వరకు, కాంగ్రెస్ మరియు భారతీయ జనతా పార్టీలు చేస్తున్న నిరాధార ఆరోపణలను వివిధ మాధ్యమాల ద్వారా నడిపిస్తున్న ప్రచార విచారణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మనము చూస్తూనే ఉండాల్సి వస్తుంది. దురదృష్టవశాత్తు, ఇది ఇప్పుడు నవభారతంలో లో సాధారణ దృశ్యంగా మారింది. ఇక్కడ ఆధారాల స్థానంలో ఆరోపణలు నిలుస్తున్నాయి, న్యాయ ప్రక్రియకు బదులుగా మాధ్యమాల కథనాలను రుద్దే ప్రయత్నం జరుగుతోంది. కానీ చివరికి, న్యాయమే విజయం సాధిస్తుంది.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అర్రివే అలీవ్ " ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతం



మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాకాష్ రెడ్డి ఫిబ్రవరి 27.

కరీంనగర్ ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్ప్రెస్) రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ చేపట్టిన "అర్రివే - - అలీవ్ " కార్యక్రమంలో భాగంగా డ్రైవర్ల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం అత్యంత విజయవంతమైంది. పోలీస్ శాఖ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ మెగా శిబిరంలో 448 మంది డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు.

**సమగ్ర కంటి పరీక్షలు - పాల్గొన్న ఆసుపత్రులు:**

నగరంలోని ప్రముఖ కంటి ఆసుపత్రులు ఈ శిబిరంలో పాల్గొని డ్రైవర్లకు అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించాయి:?డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్: 85 మందికి పరీక్షలు.?వాసన్ ఐ కేర్: 96 మందికి పరీక్షలు.?లయన్స్ డాక్టర్ మాడేకర్ ఐ హాస్పిటల్: 85 మందికి పరీక్షలు.?శరత్ మ్యాక్సివిజన్ ఐ హాస్పిటల్: 95 మందికి పరీక్షలు.?డాక్టర్ రాకేష్ ఐ హాస్పిటల్: 87 మందికి పరీక్షలు.?ఉచిత మందులు మరియు కళ్లద్దాల పంపిణీ:పరీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకు లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ తరఫున 200 కళ్లద్దాలు, 200 కంటి చుక్కల మందులను ఉచితంగా అందజేశారు. అలాగే, రేకుర్తి హాస్పిటల్ వారు సుమారు 50 మందికి ఉచిత సర్జరీ కార్డులను పంపిణీ చేశారు.?ప్రముఖుల సందేశం సందేశంఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ.. "సురక్షిత చూపు - సురక్షిత డ్రైవింగ్ - సురక్షిత గమ్యం" అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. డ్రైవర్లకు కంటి చూపు సరిగ్గా ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ , అడిషనల్ డీసీపీ భీం రావు , ఏసీపీ లు వెంకటస్వామి , విజయకుమార్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ తరఫున ప్రెసిడెంట్ లయన్ ఏ. రవీందర్ రెడ్డి, వి. రాధాకృష్ణ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, గౌతమ్ మరియు హెచ్. రాజిరెడ్డి పాల్గొన్నారు.

# కోరుట్లకు చెందిన ప్రముఖ వైద్యులు అనూప్ రావు గారు

**- తన అనుచరులతో బిజెపి లో చరడం జరిగింది**



మేకార్తి దినపత్రిక కరీంనగర్ రురల్ రిపోర్టర్ విజయ్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి 27

జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన ప్రముఖ వైద్యులు అనూప్ రావు గారు తన అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచంద్రరావు గారి సమక్షంలో ఎంపీ ధర్మపురి అరవింద్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు భారతీయ జనతా పార్టీలో చేరగా ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి గారు, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు గారు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం



మేకార్తిదినపత్రిక ఫిబ్రవరి 27 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో బరిగేలగూడెం చెందిన చుక్క సంగీత వయసు 46 ఎస్సీ మాదిగ అను ఆమె నిన్న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి అందరూ పండుకున్నరు గురువారంరోజున భర్త చుక్క బాబు ఉదయం లేచి చూడగా భార్య కనిపించడం లేదని చుట్టుపక్కల ఎక్కడ వెతికిన ఆమె జాడ తెలియలేదు.వెంటనే పోలీసు వారికి తెలుపగా ఏఎస్సై శ్రీనివాస్ ఇంటి వద్దకు వెళ్లి దరఖాస్తు తీసుకొని కేస్ దర్యాప్తు చేస్తున్నారు

# జాతీయ సైన్స్ దినోత్సవం

**- ఫిబ్రవరి 28 సందర్భంగా ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్,**
**- రాజన్న సిరిసిల్ల వారి ఆధ్వర్యంలోనిర్వహించబడినది**



మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 27 ముస్తాబాద్

ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ కి చెంది 8వ తరగతి విద్యార్థిని రాగం స్వాతి మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొని ప్రశంసా పత్రం పొందినదని పాఠశాల ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఎల్లారెడ్డి, రాజా మహమ్మద్ మరియు జింగిటి ఆనందం లు తెల్పడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మ రాజిరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది...

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com